# పంచామృత పలరసాలతో అభిషేకం...

**శ్రీ చక్ర అర్చన సామూహిక లలిత సహస్రనామ స్తోత్ర పారాయణ కుంకుమార్చన...**

కోరుట్ల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) దత్త జయంతి ఉత్సవంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకు స్వామివార్లకు పంచామృతాలు వివిధ పన రసాలతో అభిషేకం శ్రీ చక్ర అర్చన కార్యక్రమం ఉంటుంది అనంతరం సామూహిక లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం కుంకుమార్చన నిర్వహించబడును 108 మంది మహిళలచే 108 గౌరమ్మ లకు పారాయణం చేయు భక్తులచే కుంకుమార్చన శాస్త్ర నామ స్తోత్ర పారాయణం చేయాలని సంకల్పం అమ్మ వారి కృపతో ఎక్కువ మంది మహిళలు వచ్చి కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నామన్నారు పారాయణం చేయు భక్తులకు దేవాలయంలోనే అన్న ప్రసాదం ఉంటుంది పారాయణం చేసిన మహిళా మణులకు కుంకుమార్చన చేసిన గౌరమ్మ కుంకుమ బాయినమును ఇవ్వబడుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి కే కాంతారావు ఆలయ అర్చక బృందం తెలియజేశారు

# మొదటి రోజు ప్రశాంతంగా దాఖలైన నామినేషన్ ప్రక్రియ...

జగిత్యాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో మొదటి విడత 122 గ్రామ పంచాయతీ ఎన్నికలకు నవంబర్ 27వ తేది నాటి వరకు సర్పంచ్ స్థానాలకు 48 వార్డు మెంబర్ స్థానాలకు 33 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్యప్రసాద్ తెలిపారు సర్పంచ్ స్థానాలకు భీమారం 10 కథలాపూర్ 13 మల్లాపూర్ 6 కోరుట్ల 6 మెట్ పెల్లి 8 ఇబ్రహీంపట్నం 5 వార్డు మెంబర్ స్థానాలకు భీమారం 11 కథలాపూర్ 9 మల్లాపూర్ 1 కోరుట్ల 5 మెట్ పెల్లి 5 ఇబ్రహీంపట్నం 2 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి బి సత్యప్రసాద్ తెలియజేశారు

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి...

**నిర్వాహకులు త్వరితగతిన కొనుగోళ్ళు పూర్తి చేయాలి...**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) మేడిపెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా వేగంగా కొనుగోలు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణ పరిస్థితిని తూకం విధానాన్ని 17శాతం తేమ శాతం నిర్వహణను కేంద్రాల వద్ద వసతులను పరిశీలించారు కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యం పై ప్రభుత్వ నిబందనల మేరకు తేమ శాతం తప్పనిసరిగా పరిశీలించి నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోళ్ళు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు క్లస్టర్ అధికారులకు కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన బరువు యంత్రాల నిర్వహణ ధాన్యం కొనుగోళ్ళు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు ఈ పరిశీలనలో తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలి...






కోరుట్ల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో మేడిపల్లి మండల కేంద్రం కొండాపూర్ కల్వకోట కట్లకుంట గ్రామాలు అలాగే కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి అలాగే నామినేషన్ల ఫార్మ్స్ ఎంత మంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నారు నామినేషన్ స్వీకరణ రికార్డు నిర్వహణ భద్రతా ఏర్పాట్లు అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు నామినేషన్ ప్రక్రియ చట్ట బద్ధంగా ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు హెల్ప్ డెస్క్ పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు నోటీసు బోర్డుల పై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామ పత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు తొలి విడత ఎన్నికల ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు నవంబర్ 30 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు డిసెంబర్ 3 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు మొదటి విడతలో 7 మండలాల్లోని 122 గ్రామాలు 1172వార్డుల్లో డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు ఈ పరిశీలనలో తహసిల్దార్ లు ఎంపీడీవో లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు...

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి...**




కోరుట్ల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు మొదటి విడతలో బాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందన్నారు కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిది లోని అయిలాపూర్ పైడిమడుగు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను డిఎస్పి రాములు తో కలిసి పరిశీలించారు నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిబంధన ఉంటుందని నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖలు సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు లిసర్పంచ్ అభ్యర్థులకు పోలీసుల సూచనలులిఅభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలి ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలి కుల మత ప్రాంత వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడరాదు వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలని వాహనాలపై రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీతో పాటు వాహనం నంబర్ అభ్యర్థి పేరు ప్రదర్శించాలని నామినేషన్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు నామినేషన్ సమర్పించడానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి తన అనుచరులు మద్దతుదారులు మొదలైన వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అనుమతించబడును రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి మరో ఇద్దరికి మాత్రమే అనుమతించబడుతుంది ఈ కార్యక్రమంలో జిల్లా సూపరెండేంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తో పాటు డీఎస్పీ రాములు కోరుట్ల సీఐ సురేష్ ఎస్ఐ లు చిరంజీవి రామచంద్రం సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి...

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలి...**

**నామినేషన్ల కేంద్రాలను పరిశీలన...**

**అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజ గౌడ్**







కోరుట్ల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో మెట్ పల్లి మండలం గొర్రెపల్లి సాతారం మల్లాపూర్ మండలంలోని మొగిలి పేట రాఘవపేట కుస్తాపూర్ కొత్త దాంరాజ్ పల్లి గ్రామాలలో నామినేషన్ కేంద్రాలను లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పరిశీలించారు ఈ సంధర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి అలాగే నామినేషన్ల ఫార్మ్స్ ఎంత మంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నారు నామినేషన్ స్వీకరణ రికార్డు నిర్వహణ భద్రతా ఏర్పాట్లు అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్త య్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను క్రమం తప్పకుండా పాటించాలని అదే విధంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు ఈ పరిశీలనలో తహసిల్దార్ లు ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలి...

**జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత**





జగిత్యాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను గురువారం అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత సందర్శించారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత (రెవిన్యూ) విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని పిల్లల తోపాటు ఉపాధ్యాయులు కూడా కలిసి భోజనం చేయాలని తెలిపారు కచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా రిజిస్టర్ ను పరిశీలించారు రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అదే విధంగా విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు పాఠశాలలో చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు పాఠశాలకు రాని విద్యార్థుల వివరాల తగిన కారణాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తెలిపారు పాఠశాలకు సరిగ్గా హాజరు కాని విద్యార్థిని పచునూరి అక్షిత ఇంటికి అదనపు కలెక్టర్ బిఎస్ లత ప్రత్యక్షంగా వెళ్లి బడికి రాకపోవడానికి గల కారణాలు తెలుసుకొని ఆమెకి కౌన్సెలింగ్ ఇచ్చి అక్షిత ను ప్రతి రోజు బడికి పంపాలని తల్లిదండ్రులకు సూచించారు ఈ కార్యక్రమంలో సారంగాపూర్ తహసిల్దార్ వహియొద్దీన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి...

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత**



జగిత్యాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత తెలిపారు గురువారం సారంగాపూర్ మండల కేంద్రంలో కోనాపూర్ ఆర్పపల్లి ధర్మానాయక్ తండా రంగపేట నగునూర్ లచ్చక్క పేట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు కొనుగోలు కేంద్రాల్లో సన్న దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనాల్సిందేనని స్పష్టం చేశారు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి రెండు రోజుల్లోగా రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యే విధంగా చూడాలని ఆమె తెలిపారు .

# యావరు రోడ్డు ప్రధాన సమస్యగా మారింది...

**యావ రోడ్డు విస్తరణకు సహకరించండి...**

**మాజీమంత్రి సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్**



జగిత్యాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ ప్రజలకు చాలా రోజుల నుంచి యావర్ రోడ్డు ప్రధాన సమస్యగా మారింది ఇట్టే రోడ్డు విస్తరణ కై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ని ఆయన కార్యాలయంలో కలిసి యావర్ రోడ్డు విస్తరణ విషయమై వినతిపత్రం అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ 2023 లో జగిత్యాల పట్టణానికి సంబంధించి యావర్ రోడ్డు వెడల్పు జరిగితే దానికి ఏ విధమైన పరిహారం ఇవ్వచ్చు అనే విషయమై జిహెచ్ఎంసి కావచ్చు లేదా హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ట్రాన్స్ఫర్ ఆఫ్ డెవలప్మెంట్ రైట్స్ కింద రోడ్డు వెడల్పు కార్యక్రమం జరిగితే నష్టపరిహారం ఏ విధంగా ఇవ్వాలని విషయంలో జిహెచ్ఎంసి హైదరాబాద్ మున్సిపల్ పరిధిలో ట్రాన్స్ఫర్ ఆఫ్ డెవలప్మెంట్ రైట్స్ కింద రోడ్డు వెడల్పు జరిగితే డైరెక్ట్ గా వెబ్సైట్లో పెడితే బిల్డర్స్ మున్సిపల్ వారు తెలియజేసిన ప్రకారం పేమెంట్ చేసి ఆ హక్కును తీసుకొని అక్కడ వారు కన్స్ట్రక్షన్ చేస్తారన్నారు జీవో మన జగిత్యాల పట్టణానికి సంబంధించి తీసుకురావడం జరిగిందన్నారు ఈ విషయంలో రాతపూర్వకంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులు సంక్షేమ పద్దులు రివ్యూ చేసే అధికారం రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులకు ఇచ్చారని జగిత్యాల యావర్ రోడ్డు వెడల్పు విషయంలో సుదర్శన్ రెడ్డి నీ చొరవ తీసుకోమని కోరడం జరిగింది .

# జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లను మర్యాదపూర్వకంగా కలిసిన అబ్సర్వర్లు



జగిత్యాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికల కొరకు జగిత్యాల జిల్లా పరిశీలకులుగా జనరల్ అబ్సర్వర్ జి రమేష్ ఎక్స్పెండీచర్ అబ్సర్వర్ ఏం మనోహర్ లను నియమించబడగా గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ పోలింగ్ కేంద్రాలు ఓటర్ల సంఖ్య ఎన్నికల వ్యయ నిర్వహణ ఎన్నికలకు ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు ఇందులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ డిపివో రఘువరన్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి శ్రీనివాస్ గౌడ్ రేవంత్ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు

# ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం...

**దీని వల్ల భవిష్యత్తు నాశనం అవుతుంది...**

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు...**

**ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి...**

జగిత్యాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సును పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ హాజరై విద్యార్థులకు కీలక సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి చట్ట విరుద్ధ చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడకూడదని అలాంటి ఘటనలు జరిగితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు స్నేహ పూర్వక వాతావరణంలో చదువుకోవాలని సీనియర్లు జూనియర్ల ను ప్రోత్సహించి మార్గ నిర్దేశనం చేయాలని భయపెట్టడం వంటి చర్యలు చేయకూడదన్నారు ర్యాగింగ్ వల్ల బాధితుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం పడుతుందని గతంలో ర్యాగింగ్ కారణంగా అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్ లో పాల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసులు జైలు శిక్ష కాలేజీ నుండి బహిష్కరణ స్కాలర్షిప్ రద్దు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాల కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు ఉంటాయని ఎస్పీ వివరించారు కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని ర్యాగింగ్ ను పూర్తిగా నిర్మూలించేందుకు అందరూ కలిసి పని చేయాలని సూచించారు ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే 100 నంబర్కు లేదా సమీప పోలీస్ స్టేషన్కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు అదే విధంగా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ లను బలపరచాలని అధ్యాపకులకు సూచించారు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తాయని ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందించినా పోలీస్ శాఖ వెంటనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ యాంటీ ర్యాగింగ్ పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులతో యాంటీ ర్యాగింగ్ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్ హెచ్ఓడి కాద్రి అధ్యాపకులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు




# తల్లి దండ్రులను నిరాదరిస్తున్న కొడుకులకు కౌన్సిలింగ్...



జగిత్యాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు కోడళ్ళకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు గురువారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలం ధర్మపురి సారంగాపూర్ కొడిమ్యాల రాయికల్ మండలాలకు చెందిన వివిధ గ్రామాల కొడుకులు కోడళ్ళను వారి వృద్ధ తల్లిదండ్రుల తల్లిదండ్రులను పోషించకుండా నిరాదరణ కు గురి చేస్తే వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ రెవిన్యూ డివిజనల్ అధికారి 6 నెలలకు పైగా జైలు శిక్ష వేస్తారని తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకుంటే వాటిని తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్ కు ఉందని అలాగే తండ్రి మెడికల్ ఇన్ వాలిడేషన్ పై ఉద్యోగం పొందిన వారు తల్లిదండ్రులను నిరాదరిస్తే కలెక్టర్ సస్పెండ్ చేస్తారని హరి అశోక్ కుమార్ హెచ్చరించారు దీంతో ఒప్పంద పత్రాలు రాసిచ్చి వెంట తీసుకెళ్లారు కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు పి హన్మంత్ రెడ్డి వెల్ముల ప్రకాష్ గౌరిశెట్టి విశ్వనాథం ఇంద్రయ్య కరుణ లు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికలపై సమీక్ష సమావేశం...

**గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్...**

**డిజిపి శివధర్ రెడ్డి**

జగిత్యాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి గురువారం రాష్ట్రంలోని జిల్లాల ఎస్పీ లు పోలీస్ కమిషనర్లతో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో డిజిపి గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పోలింగ్ కేంద్రాలు భద్రత ఏర్పాట్లు ఎన్నికల ప్రవర్తన నియామవళి అమలు క్రిటికల్ ప్రాంతాల మీద పర్యవేక్షణ వంటి కీలక అంశాలపై చర్చించారు అనంతరం డిజిపి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికాబద్ధంగా పనిచేయాల్సి ఉంటుందని ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని నామినేషన్ ప్రక్రియ మొదలుకొని ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సరైన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడేవారు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు అనుమానితులను బైండోవర్ చేయాలని సూచించారు జిల్లాలో ఉన్న పోలీస్ స్టేషన్ ల వారిగా ఎన్నికలు జరిగే గ్రామ పంచాయతీల వివరాలతో పాటు సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గ్రామాల వివరాలను ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు ఎన్నికల అనంతరం విజేత ర్యాలీ నిర్వహించే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు ఇట్టి సమావేశంలో పాల్గొన్న జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కు తీసుకుంటున్న చర్యల వివరాలను బిజెపికి తెలియజేశారు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి డిఎస్పి వెంకటరమణ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీఖాన్ రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు





# లానెక్సస్ మార్కెట్‌లోకి నూతన బయోసెక్యూరిటీ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోలో ఉత్పత్తుల విడుదల

**లానెక్సస్ యొక్క ఇద్దరు భాగస్వాములు హువేఫార్మా, అలివిరా ద్వారా పంపిణీ**

భారతదేశం, 26 నవంబర్ 2025 ప్రత్యేక రసాయనాల సంస్థ లానెక్సస్ 26 నుంచి 28 నవంబర్ వరకు హైదరాబాద్‌లో జరగనున్న పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోలో భారత పౌల్ట్రీ మార్కెట్ కోసం లానెక్సస్ బయోసెక్యూరిటీ సొల్యూషన్స్‌లోని పలు వినూత్న ఉత్పత్తులను పరిచయం చేయనుంది. ఈ ఉత్పత్తులు టి హెచ్ 40 బయో వి ఎక్స్, విక్రాన్ హెచ్20 గ్లూటెక్సజి క్యూ 1. ఇవన్నీ లానెక్సస్ పంపిణీ మార్కెటింగ్ భాగస్వాములైన హువేఫార్మా సియా పూణే, అలివిరా అనిమల్ హెల్త్ లిమిటెడ్ ద్వారా ఎక్స్‌పోలో విడుదల చేయబడ్డాయి. ఈ కొత్త ఉత్పత్తుల ద్వారా, భారతీయ రైతులు ఆరోగ్యకరమైన మరియు సాధారణంగా మరింత సురక్షితమైన పౌల్ట్రీ ఫార్మ్ వాతావరణాన్ని నిర్వహించేందుకు సహాయపడే ఆధునిక శుద్ధి మరియు పరిశుభ్రత పరిష్కారాలను అందించడమే లానెక్సస్ బయోసెక్యూరిటీ సొల్యూషన్స్ లక్ష్యం. విక్రాన, పౌల్ట్రీ కోసం ఉపయోగించే బహుళ ప్రయోజనాల డ్రింకింగ్ వాటర్ డిస్ఇన్ఫెక్టెంట్ మరియు ఆమ్లీకరణ ద్రావణం, అలాగేగ్లూటెక్స్ జి క్యూ , బహుళ ఉపయోగాలు కలిగిన గ్లూట్ ఆధారిత విస్తృత-స్పెక్ట్రమ్ డిస్ఇన్ఫెక్టెంట్ ు వీటిని భారతదేశంలో అలివిరా పంపిణీ చేసి మార్కెట్ చేస్తుంది. ఈ సంస్థ బ్రెజిల్, యుకే, ఫ్రాన్స్ జర్మనీలోని యూరోపియన్ తయారీ ప్రమాణాలకు అనుగుణంగా ఉండే తయారీ కేంద్రాలను నిర్వహిస్తుంది. లానెక్సస్ బయోసెక్యూరిటీ సొల్యూషన్స్ గురించి మరిన్ని వివరాలు లానెక్సస్అధికారిక వెబ్‌సైట్లో లభ్యమవుతాయి.

# అంగట్లో సర్పంచల పదవులు

**తూకం ఎక్కడ ఎక్కువ తూగుతే వారికే పదవి అంటా**

**సర్పంచ్ పదవులకు వేలం**

**వేలం పాట లేక ఏకగ్రీవమా**

**ప్రజాస్వామ్యాన్ని డబ్బులున్న వ్యక్తుల పక్కల్లోకి పంపుతున్న మేధావులు**

గద్వాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి)గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో జిల్లాలోని ఆయా గ్రామ పంచాయతీలో గురువారం నుంచి సర్పంచు, వార్డు సభ్యుల నామినేషన్లు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలను ఏక గ్రీవం చేసుకునేందుకు ప్రధాన పార్టీ నాయకులు, గ్రామస్తులు వేడివేడిగా సమావేశాలు నిర్వహించి సర్పంచులను ఏకగ్రీవంగా చేసేందుకు ఏకంగా వేలం పాట నిర్వహించడం అందరి నోటా చర్చనీయాంశమైంది. గట్టు, గద్వాల, ధరూర్, కేటిదొడ్డి మండలాలో సర్పంచ్ పదవుల కోసం కొందరు ఆశావహులు పోటాపోటీగా వేలం పాడారు. ఇలా వేలం పాట రూ. 25 లక్షల నుండి సుమారు కోటి రుపాయాక వరకు వెళ్లినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ ఊర్లతో పాటు చుట్టుపక్కల ఊర్లలోని ఏ నలుగురు ఒక దగ్గర చేరినా, ప్రధాన కూడళ్ళు, టీస్టాళ్ల వద్ద ఇదే విషయంపై జోరుగా చర్చ నడుస్తోంది. ఏకగ్రీవం చేస్తే సర్పంచ్ అభ్యర్థులు లక్షల రూపాయలు ఎందుకు చెల్లిస్తారని మేధావులు ప్రశ్నిస్తున్నారు కేటిదొడ్డి మండలం చింతలకుంట 38. 50 లక్షలుగద్వాల మండలం కొండపల్లి 60 లక్షలు,గొర్లఖాన్ దొడ్డి- 57 లక్షలు వేలం పాడి ఏకగ్రీవం చేసినట్లు తెలుస్తోంది.

# రగులుతున్న స్థానిక రాజకీయం.. ఆశావహుల్లో పెరిగిన ఉత్సాహం




గద్వాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి)రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ను ప్రకటించడంతో జోగులాంబ గద్వాల జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమయ్యారు. జిల్లాలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలు వాయిదా పడతాయా అనే ఉత్కంఠతో ఎదురుచూసిన ఆశావహుల్లో షెడ్యూల్ విడుదల కావడంతో పోటీకి సర్వం సిద్ధం చేసుకునే ఉత్సాహం నెలకొంది. జిల్లా అధికారులు ఇప్పటికే ఓటర్ల జాబితాలను సిద్ధం చేయడంతో పాటు పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రకటించారు. మరోవైపు ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లను కూడా ఖరారు చేసింది. మూడు విడుతల్లో..రాష్ట్ర ఎన్నికల సంఘం డిసెంబర్ 11, 14, 17 తేదీలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఒక దశకు మరో దశకు మధ్య మూడు రోజుల వ్యవధిలో ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతున్నారుఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నియమావళి తక్షణమే అమల్లోకి వస్తుందని జిల్లా అధికారులు ప్రకటించారు. మొదటి విడత ఎన్నికల్లో భాగంగా నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలవుతుంది. పోలింగ్ ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభించి, అనంతరం ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు. ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు..జిల్లాలో మొత్తం 3.94 లక్షల మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1.99 లక్షల మంది మహిళలు, 1.93 లక్షల మంది పురుషులు ఉన్నారు. 13 మండలాలలో ఉన్న 255 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో గద్వాల, ధరూర్, కేటీ దొడ్డి, గట్టు మండలాల్లోని 106 గ్రామపంచాయతీలకు 974 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు నిర్వహిస్తారు. రెండవ విడతలో ఐజ, మల్దకల్, రాజోలి, వడ్డేపల్లి మండలాలలోని 74 గ్రామపంచాయతీలకు 716 పోలింగ్ కేంద్రాలు, మూడవ విడతలో ఇటిక్యాల, ఎర్రవల్లి, మానవపాడు, అలంపూర్, ఉండవల్లి మండలాలలో 75 గ్రామపంచాయతీల ఎన్నికలకు 700 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 2,390 పోలింగ్ కేంద్రాలఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఎక్కువ మొత్తంలో డబ్బులను బ్యాంకులో నుంచి డ్రా చేయవద్దని, డబ్బులకు సంబంధించిన ఆధారం లేకుండా వాహనాల్లో తరలిస్తే సీజ్ చేయబడతాయని అధికారులు హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉన్నారని జిల్లా కలెక్టర్ సంతోష్ తెలిపారు.

# అట్టహాసంగా కాంగ్రెస్ అభ్యర్థి కాయితీ ఆశాదీప్ రెడ్డి నామినేషన్




కల్వకుర్తి నవంబర్ 27 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి నియోజకవర్గం తాండ్ర గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా కాయితి ఆశా దీప రెడ్డి గురువారం అట్టహాసంగా సుమారు 1000 మందితో భారీ వాహనాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తరలి వెళ్లి ఎల్లికల్ గ్రామంలో ఏర్పాటుచేసిన నామినేషన్ సెంటర్లో నామినేషన్ను దాఖలు చేశారు ఈ సందర్భంగా తండ్రిని మించిన తనయుడుగా సామాజిక సేవిభవంగా గత మూడు నాలుగు సంవత్సరాల నుండి గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా నిలిచాడు అందుకే ప్రజలు ఆయననే సర్పంచ్ గా కావాలని కోరుకుంటున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కొసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పొట్టి సీనియర్ నాయకులు సాయి రెడ్డి ,విజయ కుమార్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సంకల్పం కలిగిన ఆశాదీపరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు

# స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సమీక్ష



మహబూబ్ నగర్ నవంబర్ 27( వుదయం ప్రతినిధి)స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మహబూబ్ నగర్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయిని దేవి ని గురువారం రోడ్లు అండ్ భావనల అతిథి గృహం లో జిల్లా ఎస్పీ డి. జానకి మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి. జానకి అల్లిపూర్ గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులు, భద్రతా బందోబస్తు, పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ సెంటర్ సందర్శనలో మహబూబ్నగర్ రూరల్ ఎస్సై విజయ్ పాల్గొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రశాంతంగా మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ.

**గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణ మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు.**

గద్వాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరిగే గద్వాల, ధరూరు, గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో మొత్తం 106 గ్రామపంచాయతీలకు గాను గురువారం 68 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు వేశారన్నారు. అలాగే నాలుగు మండలాల పరిధిలో 974 వార్డు స్థానాలు ఉండగా 13 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. గద్వాల మండలానికి సంబంధించి 28 గ్రామపంచాయతీలలో మొదటి రోజు 28 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు వేశారన్నారు. ధరూర్ మండలంలో 28 గ్రామ పంచాయతీలకు గాను 12 మంది అభ్యర్థులు, గట్టు మండలంలో 27 గ్రామపంచాయతీలకు గాను 22 మంది అభ్యర్థులు, కేటీ దొడ్డి మండలంలో 23 గ్రామపంచాయతీలకు గాను ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు వేసారన్నారు. వార్డు స్థానాలకు సంబంధించి గద్వాల మండలంలో 248 స్థానాలకు పది మంది, గట్టు మండలంలో 262 స్థానాలకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ వేశారన్నారు.